*Rights without duties make anarchy Duties without rights make slavery*
- Francis Bacon

June 2017 జూన్ 2017

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## 'యూనియన్ డే' ఆవిర్భావం - కా॥ తారక్‌నాథ్ గారికి నివాళి



మన ప్రియతమ నాయకులు, దివంగత నేత కా॥ వై.తారక్‌నాథ్‌గారి వర్ధంతి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీని 'యూనియన్ డే'గా పాటించాలని SBISUHC వర్కింగ్ కమిటీ, జనవరి 26న జరిగిన సమావేశంలో నిర్ణయించింది. ఈ సందర్భంగా జూన్ 20వ తేది సాయంత్రం గం.6లకు బాగ్‌లింగంపల్లి ఆర్.టి.సి. కళ్యాణ మండపంలో ఉద్విగ్న, ఉత్సాహపూరిత వాతావరణంలో సభ జరిగింది. సభకు సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షులు, కేంద్ర కమిటీ సభ్యులు కూడా హాజరు కావటం ప్రత్యేక హంగును చేకూర్చింది.

సభా ప్రాంగణంలో SBISUHC అధ్యక్షులు కా॥ ఎన్.రాధాకృష్ణన్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. సభ్యుల నినాదాలు, కరతాళ ధ్వనులతో సభాస్థలి మారుమ్రోగింది. అసోసియేట్ బ్యాంక్ సభ్యులు SBISUHCలో చేరిన అనంతరం జరిగిన ప్రథమ సమావేశం కావటంతో వారిలో ఆసక్తి, ఉత్సాహం రెండూ కొట్టొచ్చినట్లు కనిపించాయి.

సభ ప్రారంభానికి ముందు మన కామ్రేడ్స్ దేశభక్తి గీతాలతో ఆహుతులను అలరించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కా॥ తారక్‌నాథ్ గారికి నాయకులు పూలతో నివాళులర్పించారు.

SBISUHC అధ్యక్షులు కా॥ ఎన్. రాధాకృష్ణన్ తమ అధ్యక్ష ఉపన్యాసంలో కా॥ తారక్‌నాథ్ గారితో తనకు గల అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మనం తొలి "యూనియన్ డే"ను జరుపుకుంటున్నామని, ఈ నిర్ణయం తీసుకుని వర్కింగ్ కమిటీ కా॥ తారక్‌నాథ్‌గారి సముచిత స్థానాన్ని పదిలం చేసిందన్నారు. సరిగ్గా 13 సం॥ల క్రితం 2004లో కా॥ తారక్‌నాథ్ తిరుపతిలో జరిగిన జనరల్ మీటింగ్‌లో ప్రసంగిస్తూ వేదిక మీదనే తుదిశ్వాస విడిచారని, ఆనాటి దృశ్యం ఈనాటికి తన కళ్ళముందు కదలాడుతోందన్నారు. మరుసటి రోజు హిందూ దినపత్రికలో 'వేదికమీదనే మరణించిన ట్రేడ్ యూనియన్ నాయకుడు' (Trade Union Leader dies on the dais) అని ప్రముఖంగా ప్రచురించారని గుర్తుచేసుకున్నారు. కా॥ తారక్‌నాథ్ గారు గొప్ప మేధావి అని అందువల్లనే నిరంతరాయంగా 23 సం॥ మన సంస్థకు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని చెప్పారు. ఆయన తన హయాంలో ఆఫీస్ బేరర్స్‌గా పనిచేసిన వారందరికీ "సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలి, సభ్యులతో ఎలా ప్రవర్తించాలి, యాజమాన్యంతో ఎలా సంప్రదింపులు జరపాలి" మొదలగు విషయాలు ఎప్పటికప్పుడు నేర్పేవారని అన్నారు.

1981-2004 మధ్య SBISUHC ఉచ్ఛస్థితికి చేరుకుంది. ఈ నాటికీ ఆస్థానం పదిలంగా ఉండటానికి మరియు యూనియన్ బలపడటానికి ప్రధాన కారణం కా॥ తారక్‌నాథ్‌గారు, వారి సారథ్యంలో పనిచేసిన వర్కింగ్ కమిటీ సభ్యులేననేది నిర్వివాదాంశం. అందువల్లనే నేటికి కూడ ఫెడరేషన్‌లో SBISUHCకి ప్రత్యేక స్థానముంది అని తెలిపారు.




నాయకత్వం, సభ్యత్వం యొక్క సమగ్రమైన మేలు కలయికే మన యూనియన్ బలం. విలీనం నేపథ్యంలో అసోసియేట్ బ్యాంక్ ఉద్యోగులలో 80%మంది మన యూనియన్‌లో సభ్యులుగా చేరారు. మన ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్. శర్మగారి ఆలోచనలకు మన సభ్యుల కార్యాచరణ తోడవటము వల్లనే ఇది సాధ్యమైంది. అందువల్లనే ఈ ప్రతిష్ట అంతా ప్రధాన కార్యదర్శి గారికే దక్కుతుంది. రాబోయే రోజుల్లో కూడ మన సభ్యులు, కార్యకర్తలు యూనియన్ పిలుపుకు ఇదే విధంగా స్పందించి మన సంస్థను పటిష్టం చేయటంలో పునరంకితం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు.







అనంతరం సభకు హాజరైన పూర్వ నాయకులకు ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు మరియు A.O.-1 డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥ ఆర్.శ్రీరాంగారి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం జరిగింది.

పూర్వ అధ్యక్షులు కా॥ డి.యస్.ఎన్.రాజుగారు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలోనే SBISUHC గర్వించదగ్గ యూనియన్ అని, సైద్ధాంతికతకు, నిబద్ధతకు మారుపేరుగా నిలిచిందన్నారు. కా॥ వై. తారక్‌నాథ్‌గారి లాంటి మేథావి, అరుదైన వ్యక్తి నాయకత్వంలో అధ్యక్షునిగా పనిచేయటం తన అదృష్టమన్నారు. అసోసియేట్ బ్యాంకుల సభ్యులు మన యూనియన్ గొప్పతనాన్ని గుర్తించి ఇందులో చేరటం సంతోషదాయకమన్నారు. ఈ యూనియన్‌తో తమకు సుదీర్ఘమైన అనుబంధం ఉందని అందువల్లే తమను ఇక్కడికి పిలిచి అందరినీ కలిసేందుకు అవకాశం కల్పించటం చాలా సంతోషదాయకంగా ఉందన్నారు. ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు, వర్కింగ్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

మరొక పూర్వ అధ్యక్షులు కా॥ కె.యస్.రామచంద్రరావుగారు మాట్లాడుతూ చిన్నవయసులోనే SBISUHCకి కా॥ తారక్‌నాథ్ నాయకత్వం వహించటం అభినందించదగ్గ అంశమన్నారు. ఆ తరువాత ఫెడరేషన్ మరియు NCBE ప్రధాన కార్యదర్శిగా మరియు UFBUలో కూడ తమ సేవలందించారని తెల్పారు. బ్యాంక్ ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడటం కోసం కా॥ తారక్‌నాథ్‌గారు ముందుండేవారని తెలిపారు. ఆయన చదవని పుస్తకం లేదని, కార్ల్‌మార్ క్స్ నుండి మహాభారతం వరకు చదివి క్షుణ్ణంగా అర్థం చేసుకోవటమేకాక, ఆ విషయాలను తోటి నాయకులకు తెల్పుతూ వారిలో ఉత్తేజం నింపేవారన్నారు.

మన ప్రియతమ మాజీ అధ్యక్షులు కా॥ పి.నందకిశోర్‌గారు, సన్మానానికి స్పందిస్తూ SBISUHC సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా పూర్వ అసోసియేట్ బ్యాంక్ ఉద్యోగులను అభినందిస్తూ, యూనియన్ అమ్మలాంటిదని, చిన్న ఇబ్బంది కలిగినా ముందుగా యూనియనే మనకు గుర్తుకు వస్తుందని అన్నారు. అదేవిధంగా సభ్యులను ఆదుకోవటానికి ఆఫీస్ బేరర్లు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. SBISUHC, ఉద్యోగుల సర్వీస్ కండిషన్స్ ఎలా ఉండాలో ఆలోచించి వారిపట్ల జాగ్రత్త తీసుకుంటుందన్నారు. అలాగే తాను ప్రస్తుతం పెన్షనర్‌గా ఉన్నానని, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కావాలన్నా సర్వింగ్ యూనియన్ మద్దతు అత్యంత అవసరమన్నారు. SBISUHCకి ఫెడరేషన్‌లో మరియు బ్యాంకింగ్ రంగంలో అఖిల భారత స్థాయిలో మంచిగుర్తింపు ఉందని, ఇంత చక్కటి యూనియన్‌ను కా॥ తారక్‌నాథ్‌గారి తర్వాత కా॥ యం.వి.మురళిగారు కా॥ వి.వి.యస్.ఆర్. శర్మగారు సమర్థవంతంగా నడిపించటం అభినందనీయమన్నారు.

AO-2 ఉపాధ్యక్షులు కా॥ వేణుగోపాల్ మాట్లాడుతూ కా॥ తారక్‌నాథ్‌గారి టైమ్‌లో 9 క్రెడిట్ సొసైటీలు ఉండేవని, వాటిని ఒకతాటిపైకి తేవటంలో ఆయన ముఖ్యపాత్ర వహించారన్నారు. లోనింగ్ విధానాన్ని కూడా మార్పు చేశారని, అలాగే సభ్యుల సౌకర్యంకోసం గెస్ట్ హౌస్‌లు నిర్మించాలనేది ఆయన కల అని గుర్తు చేసుకున్నారు. ఈ రోజున యస్.బి.ఐ. స్టాఫ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీల మరియు SBISUHC ఆధ్వర్యంలో 5 గెస్ట్ హౌస్‌లు విజయవంతంగా నడుపబడుతున్నాయని, కాని ఆయన ఉన్నప్పుడు ఇది జరగకపోవటం బాధాకరమన్నారు.










సభను ఆర్గనైజ్ చేయటంలో ప్రధాన బాధ్యత వహించిన AO-1 డిజిఎస్ కా॥ శ్రీరాం సభను ఉద్దేశించి మాట్లాడుతూ కా॥ తారక్‌నాథ్‌గారు బలమైన యూనియన్‌కి బలమైన నాయకుడన్నారు. అంతేకాక ఈ సభ పాత, కొత్తల మేలుకలయికగా అభివర్ణించారు. పదవీ విరమణ చేసిన నాయకులందరిని ఒక్క దగ్గర చూడటం కనులపండుగగా ఉందన్నారు. కా॥ తారక్‌నాథ్‌గారి జ్ఞాపకార్థం గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని, దీనిని సాధ్యం చేయటంలో సహకరించిన సభ్యులందరికీ పేరు పేరునా అభినందనలు తెలియచేశారు. ఈ సంస్కృతిని చూసి మన నూతన సభ్యులు కూడ చాలా ఆకర్షితులయ్యారన్నారు. బ్యాంకుల విలీనం రోజున యూనియన్ ఇచ్చిన సర్క్యులర్‌ను పంచటంలోనూ, అసోసియేట్ బ్యాంకు ఉద్యోగులను ఆహ్వానించటంలోను, వారిలోని భయాందోళనలు తొలగించటంలోను లోకల్ సెక్రటరీలు, సభ్యులు చాల కష్టపడ్డారన్నారు. వారందరి కష్టాల ఫలితం వల్లనే ఈ రోజున అందరం అరమరికలు లేకుండా కలసి కూర్చోవటమేకాక, 'యూనియన్ డే' ఆవిర్భావాన్ని జరుపకుంటున్నామన్నారు.

ప్రతికూల పరిస్థితుల్లోనే నాయకుడిలోని నాయకత్వం ప్రతిభ బయటపడుతుందనటానికి కా॥ వై. తారక్‌నాథ్‌గారే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. కా॥ తారక్‌నాథ్‌గారి హఠాన్మరణంతో కా॥ యం.వి.మురళిగారు ఆ తరువాత కా॥ శర్మగారు ఆ బాధ్యతను చేపట్టి యూనియన్‌ను అత్యున్నత స్థానానికి తీసుకు వచ్చారు. ఇటువంటి నాయకులు ఉండటం మన అదృష్టం అని కా॥ శ్రీరాం చెప్పారు. యూనియన్ బలంగా ఉంటేనే ఫెడరేషన్ బలంగా ఉంటుందని, అందువల్ల సభ్యులందరూ ఒక్కతాటిమీద నిలవాలని కోరుకున్నారు.

కా॥ తారక్‌నాథ్‌గారి వర్ధంతి సందర్భంగా యూనియన్ హెడ్‌క్వార్టర్స్ లహరి వృద్ధుల మరియు అనాథ పిల్లల ఆశ్రమానికి 3 బర్నర్ల గ్యాస్ స్టౌవ్ మరియు 400 లీటర్ల సామర్థ్యం గల ఫ్రీజర్‌ను విరాళంగా ఇచ్చారు. లోకల్ హెడ్ ఆఫీస్ ఆవరణలో ఉన్న బ్రాంచీలన్నీ కలిసి కస్తూరిబాగాంధీ నేషనల్ మెమోరియల్ మానసిక వికలాంగుల కేంద్రానికి మిక్సర్‌లు, ఫ్యాన్‌లు, గ్రైండర్ విరాళంగా ఇచ్చారు.

SBISUHC ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ సభను ఉద్దేశించి మాట్లాడుతూ గత జనరల్ బాడీ మీటింగ్ నుండి మన సోషల్ సర్వీస్ కార్యక్రమాలను 'యూనియన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ'గా పిలుస్తున్నామన్నారు. 2015లో వచ్చిన 'హుద్ హుద్ తుఫాన్' సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ స్కూల్ బాగా దెబ్బతిన్నదని, మన యూనియన్ తరపున రూ.45లక్షలు ఖర్చు చేసి 1200 మంది విద్యార్థులున్న ఆ స్కూలుకు 3 తరగతి గదులతోపాటు పిల్లలు భోజనం చేసేందుకు వీలుగా డైనింగ్ మరియు మల్టీపర్పస్ హాల్స్‌ను నిర్మించి ఇచ్చామన్నారు.

దేశం మొత్తం మీద మన యూనియన్ మంచి గుర్తింపు కలిగి ఉన్నదంటే దానికి ముఖ్యకారణం కా॥ వై.తారక్‌నాథ్‌గారి కృషేనని తెలిపారు. ఆయన జ్ఞాపకార్థం వారిని స్మరించుకుంటూ అన్ని యూనిట్స్‌లోనూ సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. కా॥ తారక్‌నాథ్‌గారిలో ఎన్నో అద్భుతమైన లక్షణాలు ఉన్నాయని ఈతరం కామ్రేడ్స్ వాటిని అనుసరించినట్లయితే గొప్పనాయకులు కాగలరని తెలిపారు. ఆయన ఒక గొప్ప ఉపన్యాసకుడని, తన ఉపన్యాసంతో సభికులను మంత్రముగ్ధులను చేసేవారన్నారు. అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకునే వారన్నారు. పుస్తకాలను ఎక్కువగా చదివేవారని, తాను తెలుసుకున్న విషయాలను ఇతరులకు తెలియజేసేవారని తెలిపారు.







యాజమాన్యంతో ఆయన నెగోషియేషన్ విధానం ఒక అద్భుతం. అన్ని స్థాయిలలోను ఆయనతో దగ్గరగా ఉండి చూసే అవకాశం తనకు కలిగింది. మనం అడిగిన వాటన్నిటినీ మేనేజ్‌మెంట్ ఒప్పుకోదు. కానీ వాటిని ఒప్పించటానికి మనం పూర్తిస్థాయిలో ప్రయత్నం చెయ్యాలి. యాజమాన్యం మొండి వైఖరితో ఉన్నప్పుడు మనం ప్రత్యామ్నాయాన్ని చూపించగలగాలి. దీనికి ఉదాహరణ క్లీన్ నోట్ పాలసి. నోట్ల క్వాలిటీ దెబ్బ తింటోంది. కాబట్టి స్టాప్లింగ్ చేయకూడదనేది ఆ పాలసిలోని అంశం. అప్పుడు తారక్‌నాథ్‌గారు ఆ పాలసీలోని అంశాలకు అనుగుణంగా మరియు ఎంప్లాయిస్ భద్రతకు భంగం కలగకుండా ఒక ప్రత్యామ్నాయ ప్రతిపాదనతో మన బ్యాంక్‌లో దానిని ఆచరణలోనికి తీసుకొనిరావడం జరిగింది. దీనికి యు.ఎఫ్.బి.యు. లోని ఇతర యూనియన్లు మొదట వ్యతిరేకించినా, అది ఒకసారి అమలులోకి వచ్చాక తారక్‌నాథ్‌గారి నిర్ణయం సరైనదేనని వారికి అర్థమయింది" అని కామ్రేడ్ శర్మ తెలిపారు.

"ఇంటర్ సర్కిల్ ట్రాన్స్‌ఫర్స్ గురించి మాట్లాడుతూ "తెలంగాణ నుండి ఆంధ్ర ప్రదేశ్‌కు వెళ్ళాల్సిన వాళ్ళు వందల్లో ఉన్నారు. అట్నుంచి ఇటు వచ్చేవాళ్లు పదుల సంఖ్యలో ఉన్నారు. మరి వీళ్ళను ఎలా సర్దుబాటు చేయాలి? దీనిని ఏ రకంగా పరిష్కరించాలని సెంట్రల్ ఆఫీస్‌తో మాట్లాడుతున్నాము. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటం కోసం కొత్త ఇంటర్ సర్కిల్ పాలసీపై మేనేజ్‌మెంట్, ఫెడరేషన్ మధ్య చర్చలు జరుగుతున్నాయి, త్వరలోనే దీనిమీద కూడ ఒక అగ్రిమెంట్ పై సంతకాలు చేసే అవకాశం వుందని" సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య తెలిపారు.

ఇటీవలే జరిగిన అసోసియేట్ బ్యాంక్స్ విలీనం గురించి మాట్లాడుతూ "యస్.బి.ఐ. లో పార్ట్‌టైమ్ ఉద్యోగులను ఫుల్‌టైమ్ ఉద్యోగులుగా ఇదివరలోనే చేశారు. అదేవిధంగా అసోసియేట్ బ్యాంకులలో ఉన్న పార్ట్‌టైమ్ ఉద్యోగులను కూడ ఫుల్‌టైమ్ ఉద్యోగులుగా తీసుకోవాలని ఫెడరేషన్ మేనేజ్‌మెంట్‌ను కోరటంతో అందుకు మేనేజ్‌మెంట్ సమ్మతించింది. ఇది కేవలం ఫెడరేషన్ మాత్రమే చేయగలదు, వేరెవరూ చేయలేరని" కా॥ శర్మ వివరించారు.

"మన యూనియన్ అన్ని విషయాలను టేకప్ చేస్తుంది. పోస్టింగ్‌లు మరియు ట్రాన్స్‌ఫర్లు మాత్రమేకాదు. సభ్యులు తమంతట తాము యాజమాన్యంతో మాట్లాడుకొనే అవసరం ఉండదని" తెలియ చేశారు. మనకు కొన్ని విధి విధానాలు, పద్ధతులు ఉన్నాయని, ఎవరు నాయకత్వంలో ఉన్నా ఆ విధానాలను తప్పకుండా పాటించాల్సిందేనని, అందువల్లనే మనం పటిష్టంగా ఉన్నామన్నారు. పరస్పరం సహకరించుకునే ఒక మంచి సంస్కృతి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాండ్‌లో అంతర్లీనంగా ఉందన్నారు. ఇప్పుడు యస్.బి.ఐ. ప్రపంచంలో అతిపెద్ద బ్యాంకుల జాబితాలో మొదటి 50 స్థానాల్లో ఉందంటే ఆ విజయంలో ఉద్యోగులకు కూడ భాగస్వామ్యం ఉందన్నారు. వీలైనంత తరచుగా నాయకత్వం సభ్యులతో ప్రత్యక్షంగా ఇంటరాక్ట్ కావటానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. 'యూనియన్ డే'ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. యూనియన్ అభివృద్ధి కోసం మనం చేసే ఏ పనినైనా పై నుండి ఆయన (కా॥ తారక్‌నాథ్‌గారు) దీవిస్తారని తెలిపారు.

"యూనియన్ డే" సభలోని మరొక ఆకర్షణీయమైన అంశం 'యూనియన్ వెబ్‌సైట్' ప్రారంభోత్సవం. వెబ్‌సైట్ ప్రారంభానికి ముందు కా॥వి.వి.యస్.ఆర్.శర్మ దాని నేపథ్యాన్ని వివరించారు. యూనియన్‌కు ఒక వెబ్‌సైట్ ఉండాలనే బలమైన డిమాండ్ చాలకాలంగా సభ్యులనుండి వస్తోందని, గత వర్కింగ్ కమిటీ సమావేశంలో కూడా దీనిమీద చర్చ జరిగిందని తెలియజేశారు. సభ్యుల ఆకాంక్షకు అనుగుణంగా వెబ్‌సైట్‌ను రూపొందించడం జరిగిందని తెలియచేస్తూ, మొదటి 'యూనియన్ డే' సందర్భంగా దాన్ని ఆవిష్కరించడం జరుగుతోందని తెలిపారు. వెబ్‌సైట్‌ను ఎవరు ఆవిష్కరిస్తారా అని ఆతృతగా ఎదురు చూస్తున్న సభ్యులకు కా॥ యం.వి.మురళిగారి పేరు చెప్పటంతో సభ కరతాళ ధ్వనులతో మారుమ్రోగింది. అమెరికాలో ఉన్న కా॥యం.వి.మురళిగారు అక్కడినుండే ఆన్‌లైన్‌లో మాట్లాడటం మరియు వెబ్‌సైట్‌ను ప్రారంభించడం సభికులకు ఆనందాన్ని కలుగజేసింది. కా॥ యం.వి.మురళిగారు మాట్లాడుతూ జూన్ 20 యూనియన్ చరిత్రలో మరపురాని రోజని, కా॥ తారక్‌నాథ్‌గారు అసమానమైన నాయకుడని శ్లాఘించారు. మన యూనియన్ చరిత్ర 3 దశలుగా గోచరిస్తుందని, మొదటి దశ- 1958లో యూనియన్ అవతరించిందని, రెండవదశ- 1969-2004 మధ్య మన సర్కిల్ యూనియన్ ఏర్పడినప్పటి నుండి యూనియన్‌లో ఏర్పడిన క్లిష్ట పరిస్థితులనుండి బయటపడిన వరకు. ఈ సమయంలోనే కా॥ తారక్‌నాథ్‌గారి సారథ్యంలో ఉచ్ఛదశకు చేరిందన్నారు. ఇక మూడవ దశగా 2004 నుండి వర్తమానం వరకు- ఈ సమయంలో గతంలో తరలిపోయిన ఫెడరేషన్, ఎన్.సి.బి.ఇ.లను తిరిగి సాధించుకోగలిగామన్నారు. వెబ్‌సైట్ ప్రారంభించాలనే చిరకాల కోర్కె ఈ రోజున నెరవేరుతున్నందుకు ఆనందంగా ఉందని, సభ్యులకు సమాచారాన్ని వేగంగా చేరవేయడంలో ఇది ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ అవకాశం కల్పించిన స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ నాయకత్వానికి తన ధన్యవాదాలు తెలియజేసారు.

వేదికపైన ఆసీనులైన వారిలో కా॥ కె.యస్. రవీంద్రనాథ్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ క్వార్టర్స్, కా॥ పి.భాస్కర్‌రావు, డి.జి.యస్. హెడ్‌క్వార్టర్స్, కా॥ శ్రీనివాస శర్మ, డి.జి.యస్. హెడ్‌క్వార్టర్స్, కా॥ టి. సుబ్బారావు, జనరల్ ట్రెజరర్, ట్రెజరర్ కా॥ శ్రీనివాస్ శాండిల్య, హెడ్ క్వార్టర్స్ ఏ.జి.యస్. కా॥ సి. సంధ్య, మాద్యాలు ఏ.జి.యస్.లు కా॥ టి. సత్యనారాయణబాబు, కా॥ బి. సంజయ్ సింగ్ చౌహాన్, కా॥ ఏ.మల్లికార్జునరెడ్డిలు ఉన్నారు. నాటి సమావేశం కా॥ సంజయ్ సింగ్ చౌహాన్ వందన సమర్పణతో ముగిసింది.

## హెడ్‌క్వార్టర్స్











కామ్రేడ్ తారక్‌నాథ్ వర్ధంతి సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యాలయంలో జూన్ 20న జరిగిన సంస్మరణ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కా॥ ఎన్.రాధాకృష్ణన్, జనరల్ సెక్రటరీ కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ, కామ్రేడ్ తారక్‌నాథ్‌గారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. హెడ్ క్వార్టర్స్ ఆఫీస్ బేరర్స్, హైదరాబాదు క్రెడిట్ సొసైటీ పాలకమండలి సభ్యులు, స్థానిక యూనియన్ నాయకులు, ఎల్‌హెచ్‌ఓ ప్రాంగణ యూనిట్స్ లోకల్ సెక్రటరీలు, సభ్యులు కా॥తారక్‌నాథ్‌గారికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు కా॥ రాధాకృష్ణన్ మరియు ప్రధాన కార్యదర్శి వి.వి.యస్.ఆర్. శర్మ మాట్లాడుతూ కా॥ తారక్‌నాథ్‌గారి స్ఫూర్తితోనే యూనియన్ ముందుకెళుతోందని తెలిపారు. యూనియన్‌లో ఆయనపేరు, చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోవాలనే ఉద్దేశంతోనే జూన్ 20వ తేదీన "యూనియన్ డే"గా జరపాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం యూనియన్‌డే సందర్భంగా ఆయన ఆశయాలకు అనుగుణంగా సభ్యులందరూ యూనియన్‌కు పునరంకితమయ్యే వీలు కలుగుతుందన్నారు.

ఆయన తరచుగా దర్శించుకునే కందస్వామి వీధిలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక అర్చన, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు చాదర్‌ఘాట్ సాయిబాబా గుడిలో పూజలు జరిపి వందలాది పేదలకు అన్నదానం చేసారు.

యూనియన్ డేను పురస్కరించుకుని సర్కిల్ వ్యాప్తంగా యూనియన్ సభ్యులు, కార్యకర్తలు సభలు ఏర్పాటు చేసి కా॥ తారక్‌నాథ్‌కు ఘనంగా నివాళులర్పించడమే కాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సామాజిక కార్యక్రమాల వివరాలను పొందుపరుస్తున్నాము.

# హైదరాబాదు రీజనల్ ఆఫీస్ – 1

















| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| సికింద్రాబాద్ – రీజియన్ | ఆదరణ వృద్ధాశ్రమంలో ఆక్సిజన్ సిలిండర్, 3 గీజర్లు 2 వాటర్ ప్యూరిఫైయర్‌లు, 5 ఫ్యాన్లు, బి.పి. ఆపరేటస్, గ్లూకోమీటర్, 10 కుర్చీలను అందచేసారు. |
| హైదరాబాద్ – రీజియన్ | లాలన వెల్ఫేర్ సంస్థకునోటు పుస్తకాలు, బ్యాగులు, అల్మారాలు, వాషింగ్ మిషన్‌ను విరాళంగా ఇచ్చారు. |
| హైదరాబాద్ – రీజియన్ | PAWAEN CAP మానసిక వికలాంగుల కేంద్రంలో పిల్లలకు ఇండోర్ మరియు ఔట్‌డోర్ స్పోర్ట్స్ ఐటమ్స్ అందచేసారు. |

| | |
|---|---|
| హైదరాబాద్ – రీజియన్ | శాంతినిలయంలో (అనాథ మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు) విద్యార్థులకు షూస్, స్కూలు బ్యాగులు మరియు యూనిఫాంలు పంపిణీ చేసారు. |
| సికింద్రాబాద్ – రీజియన్ | నేరేడ్‌మెట్ క్రాస్ రోడ్‌లోని మదర్స్ నెస్ట్‌కు ప్లాస్టిక్ కుర్చీలు, 12 లీటర్ల ప్రెజర్ కుక్కర్, బీరువా, మంచము, సోలార్ హీటర్ విరాళంగా ఇచ్చారు. |
| హైదరాబాద్ – రీజియన్ | కీర్తన ఫౌండేషన్‌లో విద్యార్థులకు టెక్ట్స్ పుస్తకాలు, బ్యాగులు, షూస్, జామెట్రీ బాక్స్‌లు, యూనిఫాంలు పంపిణీ చేసారు. |
| హైదరాబాద్ – రీజియన్ | స్ఫూర్తిజ్యోతి ఫౌండేషన్‌లో విద్యార్థులకు బ్యాగులు, రైస్ కుక్కర్‌లు, షెల్ఫ్‌లు అందచేసారు. |
| హైదరాబాద్ – రీజియన్ | గ్లోరీ షోలోమ్ మినిస్ట్రీస్ అనాథ ఆశ్రమంలో నోటుపుస్తకాలు, బ్యాగులు, వాటర్ బాటిళ్ళు, జామెట్రీ బాక్సులు, ఒక నెలకు సరిపడా భోజన సామాగ్రిని అందచేసారు. |
| CCPC (హైదరాబాద్) | 1. గర్ల్స్ ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్‌ను విరాళంగా ఇచ్చారు. |
| | 2. నిర్వాణ ఫౌండేషన్‌లో అనాథ విద్యార్థులకు పుస్తకాలు, బోర్డు, భోజన సామగ్రి మరియు వాటర్ ఫిల్టర్ పంపిణీ చేసారు. |
| | 3. అనురాగ వృద్ధాశ్రమంలో వాషింగ్ మెషిన్ విరాళంగా అందచేసారు. |

## హైదరాబాదు రీజనల్ ఆఫీస్ – 2


























| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| నిర్మల్ | శాంతినికేతన్, మానసిక వికలాంగుల కేంద్రానికి 24 కుర్చీలు, కేంద్రంలోని పిల్లలకు పండ్లు, బ్రెడ్డు అందచేసారు. |
| భువనగిరి | స్థానిక ఆసుపత్రిలో బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేసారు. |
| ఖమ్మం | మానసిక వికలాంగుల కేంద్రం మరియు వృద్ధాశ్రమంలో భోజన సామగ్రిని విరాళంగా ఇచ్చారు. |
| పటాన్‌చెరు | స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. |
| వరంగల్ | మెషనరీస్ ఆఫ్ ఛారిటీలో అనాథ పిల్లలకు, అల్పాహారం, బట్టలు, పంపిణీ చేసారు. |
| వనపర్తి | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| పెద్దపల్లి | స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో ఫ్యాన్, మిక్సర్, బియ్యం బస్తా నూనెపాకెట్లు అందచేసారు. |
| బాదేపల్లి | అనురాగిణి బాల కల్యాణ ఆశ్రమంలోని అనాథ పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేశారు. |

| | |
|---|---|
| మహబూబ్‌నగర్, న్యూటౌన్ ఎనుగొండ, క్లాక్ టవర్, రాయచూర్‌రోడ్, LBO, మెట్టుగడ్డ, రామాలయం స్ట్రీట్, RBO పద్మావతి కాలని, గణేష్ నగర్, రాజేంద్రనగర్ | మహాత్మగాంధీ పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేసారు. |
| ఐజ, గట్టు, గద్వాల్, రాజీవ్‌మార్గ్ | స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ చేసారు. |
| నారాయణపేట, కనుకుర్తి, దామరగిద్ద | ప్రభుత్వ పాఠశాలకు 4 సీలింగ్ ఫ్యాన్‌లు అందచేసారు. |
| ఐథోల్, నాగర్‌కర్నూలు | బి.సి.హాస్టల్‌కు సీలింగ్ ఫ్యాన్‌లు, వాటర్ కేన్‌లు విరాళంగా ఇచ్చారు. |
| కల్వకుర్తి, ఆమన్‌గల్లు, వెల్దండ, వెల్జాల్ మాడ్గుల్, కడ్తాల్, మిడ్జిల్ | అనాథ విద్యార్థుల పాఠశాలలో 15మందికి రీడింగ్ ప్యాడ్‌లు మరియు కుర్చీలు విరాళంగా ఇచ్చారు. |
| పెబ్బేర్, ఏదుల, వనపర్తి, సవాయిగూడెం సోలిపూర్, గోపాల్‌పేట, నాగవరం, శ్రీనివాసపురం | రెడ్‌క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| అచ్చంపేట | స్థానిక వృద్ధాశ్రమంలో బ్లాంకెట్లు పంపిణీ చేసారు. |
| కొల్లాపూర్ | వాణి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేసారు. |
| మద్దూరు, కొసిగి, కొడంగల్ | ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందచేసారు. |
| కొత్తకోట | అంగన్‌వాడి కేంద్రంలో విద్యార్థులకు 40 ప్లేట్లు, 40 గ్లాసులు అందజేసారు. |
| జెడ్చర్ల | అనురాగిణి ట్రస్ట్‌లో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు. |
| మనోపాడ్ | స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, కంపాస్ బాక్స్‌లు, పెన్నులు పంపిణీ చేసారు. |
| అల్లంపూర్, ఉండవల్లి, శాంతినగర్ | వెంకటరామ్‌రెడ్డి అనాథ ఆశ్రమంలో 100 కె.జీ. బియ్యం అందచేసారు. |
| కరీంనగర్ | స్థానిక అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. |
| నిజామాబాద్ | స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసారు. |
| జహీరాబాద్ | ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసారు. |
| ముత్తంగి | స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. |
| మిర్యాలగూడ | స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. |
| సదాశివపేట | ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసారు. |

# విజయవాడ రీజనల్ ఆఫీస్





















| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| సజ్జాపురం | స్పందన మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు భోజన సదుపాయాలు కల్పించారు. పేదవారికి పండ్లు పంపిణీ చేసారు. |
| పాలకొల్లు మెయిన్, గోపురం రోడ్ మరియు పాలకొల్లు స్థానిక యూనిట్లు | పూలపల్లిలోని వృద్ధాశ్రమంలో పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేసారు. |
| రాజమండ్రి రీజియన్ బ్రాంచీలు | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| భీమవరం, ADB భీమవరం, భీమవరం H.B. Colony చినమైరాం, వెడ్డన్ డే బ్రాంచి, గుణుపూడి, RBO భీమవరం | శ్రీసాయిబాబా గుడి దగ్గర పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| రాజీవ్ చౌక్ బ్రాంచి | జూన్ 20న బ్రాంచికి వచ్చిన సీనియర్ సిటిజన్ కస్టమర్లకు పండ్లు పంపిణీ చేశారు. |
| పామర్రు | వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసారు. |
| ఏలూరు | HIV సోకిన పిల్లల పునరావాస కేంద్రంలో ఒక నెలకు సరిపడా కిరణా సామాగ్రి అందచేసారు. |
| మచిలీపట్నం | ప్రభుత్వ వికలాంగుల కేంద్రంలో అల్పాహారం, శ్రీవాసవి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. |
| లింగపాలెం, చింతలపూడి | M.P.P. ఎలిమెంటరీ పాఠశాలలో 40మంది విద్యార్థులకు, ప్లేట్లు, గ్లాసులు అందచేసారు. |
| కంచికచర్ల | ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు పంపిణీ చేసారు. |
| అవనిగడ్డ | ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. |
| గుడివాడ, గుడివాడ బజార్, రాజేంద్రనగర్, నెహ్రూచౌక్ | శాంతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| కైకలూరు, ADB కైకలూరు, కలిదిండి | బి.సి.గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థులకు బిస్కెట్లు, పెన్నులు పంపిణీ చేసారు. |
| నందిగామ | శ్రీదేవినేని వెంకట రమణ ఏరియా వైద్యశాలలో పండ్లు పంపిణీ చేశారు. |
| లక్ష్మీపురం | చల్లపల్లిలోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| రెడ్డిగూడెం | మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, అందచేసారు. |
| లబ్బీపేట, విజయవాడ | రోటరీ క్లబ్‌లో 40మంది బ్యాంకు సిబ్బంది రక్తదానం చేశారు. పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేసారు. |
| వుయ్యూరు | మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు లంచ్‌బాక్సులు పంపిణీ చేసారు. |
| రెడ్డిగణపవరం | ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు. |
| గన్నవరం | కేసరపల్లి లెప్రసీ కాలనీలో రోగులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేసారు. |

# విశాఖపట్నం రీజనల్ ఆఫీస్

























| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| విశాఖపట్టణం | 1. మనసు బాలికల సంరక్షణా కేంద్రంలో విద్యార్థులకు వస్త్రాలను అందచేసారు.<br>2. జెనరేషన్ యువలో రిఫ్రిజిరేటర్ విరాళంగా ఇచ్చారు.<br>3. జన్మానంద రామానంద ఆశ్రమ సాధు మఠంలో షెడ్ నిర్మాణానికి రేకులను అందచేసారు. |
| శ్రీకాకుళం స్థానిక బ్రాంచీలు | బెహరా మానసిక వికలాంగుల వికాసకేంద్రంకు రూ. 10,000/- విలువగల భోజన సామగ్రి అందచేసారు. |
| బొబ్బిలి | పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసారు. |
| సాలూరు | స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేసారు. |
| పూసపాటిరేగ | పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసారు. |
| పార్వతీపురం | స్థానిక పురపాలక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసారు. |
| విజయనగరం | పేద ప్రజలకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేసారు. |

# తిరుపతి రీజనల్ ఆఫీస్


































| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| కర్నూలు | 1. రక్తదాన శిబిరం నిర్వహించారు.<br>2. మాతా అన్న పూర్ణేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు. |
| నంద్యాల | పరివర్తన లైఫ్ సెంటర్‌లో ఎయిడ్స్ బాధిత పిల్లలకు మందులు, అల్‌మరా ఇచ్చారు.<br>సంఘమిత్ర అనాధాశ్రమంలో 20 కుర్చీలు పంపిణీ చేసారు.<br>గాంధీ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌లు పంపిణీ చేశారు. |
| ఆదోని | వివేకానంద సాంస్కృతోన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| కళ్యాణదుర్గం, కంబదూరు | వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసారు. |
| హిందుపురము | స్థానిక రైతులకు, అన్నదానం విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేసారు. |
| ధర్మవరం | ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. |
| పెనుకొండ | నిరుపేద విద్యార్థినికి పుస్తకాలు, పెన్నులు అందచేసారు. |
| పుట్టపర్తి | అనాథ ఆశ్రమానికి బియ్యం అందచేసారు. |
| కదిరి | ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్లు అందచేసారు. |
| అనంతపురం<br>A.O. యూనిట్, తిరుపతి | రక్తదాన శిబిరం నిర్వహించారు.<br>రక్తదాన కార్యక్రమము నిర్వహించారు. |
| తిరుపతి మెయిన్ బ్రాంచి | అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| e-SBH, తిరుపతి మెయిన్ బ్రాంచి | అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| తిరుపతి లోకల్ యూనిట్స్ | అభయక్షేత్రం, అక్షయక్షేత్రంలోని వికలాంగ విద్యార్థులకు ఆర్థిక వితరణ చేసారు. |
| కడప మెయిన్ బ్రాంచి | రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. |
| నెల్లూరు మెయిన్ బ్రాంచి, కావలి బ్రాంచి | రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. |
| పీలేరు, పీలేరు బజారు,<br>ఎల్లంకి వారి పల్లె, రొంపిచెర్ల | అంగన్‌వాడి విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్‌లు అందజేసారు. పీలేరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. |
| వాయల్పాడు | శ్రీ చౌడేశ్వరీ దేవి వృద్ధాశ్రమములో అన్నదానము చేసారు. |
| సత్యవీడు | రోగులకు పండ్లు పంపిణీ చేసారు. |
| నెల్లూరు | శ్రీ శారద వృద్ధాశ్రమంలో ఇన్వర్టర్ అందచేసారు. |
| పలమనేరు, పలమనేరు బజార్ | అనాథాశ్రమమునకు (ఆర్.ఐ.యం.ఆర్.యస్.) స్టౌవ్ వితరణ చేసారు. |
| మదనపల్లి, ఎన్.టి.ఆర్.సర్కిల్, | అన్నదానం చేసి రోగులకు పండ్లు పంపిణీ చేసారు. |
| చిత్తూరు, గ్రీమ్స్‌పేట,<br>కొంగారెడ్డిపల్లి, గాంధీరోడ్ | శ్రీ సద్గురు సేవాశ్రమంలో అన్నదానం చేసారు. |
| కలికిరి | గవర్నమెంట్ స్కూల్ నందు బుక్స్, ప్యాడ్స్, పెన్నులు మరియు పెన్సిళ్లు పంపిణీ చేసారు. |
| బంగారుపాళ్యం, కె.జి.సత్రం | కారుణ్య చిల్డ్రన్ హోమ్‌లో సీలింగ్ ఫ్యాన్ అంద చేసారు. |
| బి.కొత్తకోట | వృద్ధాశ్రమంలో అన్నదానం చేసి కుర్చీలు పంపిణీ చేసారు. |
| కుప్పం లోకల్ బ్రాంచీలు | ప్రభుత్వ పాఠశాలలోని బధిర విద్యార్థులకు అన్నదానం చేసారు. |
| | SBI Palace Road, Kuppam శాఖనందు పనిచేయుచున్న కా॥ మురళి, కా॥ సుధాకర్ బాబు, కా॥ వినోద్ కుమార్, కా॥ శ్రీనివాస్‌లు అవయదానం చేయడం జరిగింది. |

# గుంటూరు రీజనల్ ఆఫీస్






























| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| పిట్టకాయగుళ్ళ, కంభం, బేస్తవారిపేట | రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. |
| కుందుకూరుచ, కనిగిరి, పొదిలి | 1) స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు ఫ్యాన్లు, దుప్పట్లు పంపిణీ చేసారు.<br>2) యస్.ఆర్.ఆర్. మానసిక వికాస కేంద్రం మరియు బధిరుల పాఠశాలలో పండ్లు పంపిణీ చేసారు. |
| ఒంగోలు, యస్.యం.ఇ.ఒంగోలు, కలెక్టరేట్ | అనాథ బాల బాలికల ఆశ్రమంలో వాటర్ కూలర్ పంపిణీ చేసారు. |
| మార్కాపురం | పేదలకు వస్త్రదానం చేసి అల్పాహారం ఏర్పాటు చేసారు. |

## e-CIRCULARS ISSUED DURING MAY - 2017

SCHEME FOR EXTENDING MISCELLANEOUS BENEFITS / FACILITIES TO EMPLOYEES / OFFICERS ON VOLUNTARY RETIREMENT : REVIEW
CDO/P&HRD-PM/12/2017 - 18 DATED 05/05/2017

INCENTIVE BASED CAMPAIGN 'CASH KI AADAT BADLO' FOR DIGITAL ONBOARDING EXTENSION UPTO 31ST JULY, 2017
CS&NB/CS&NB-TECH/2/2017 - 18 DATED 05/05/2017

STAFF:: MISCELLANEOUS PAYMENT OF DEARNESS ALLOWANCE FOR THE MONTHS OF MAY, JUNE & JULY 2017
CDO/P&HRD-IR/13/2017 - 18 DATED 05/05/2017

BUSINESS CORRESPONDENT (BC) CHANNEL
RABG/RB-AC-AC/8/2017 - 18 DATED 06/05/2017

MASTER CIRCULAR ON HOME LOANS UPDATED UPTO 30.04.2017
NBG/RE,H&HD-HL/7/2017 - 18 DATED 08/05/2017

SPECIAL HOME LOAN INTEREST RATE UPTO JULY, 2017
NBG/RE,H&HD-HL/8/2017 - 18 DATED 09/05/2017

NRI SERVICES OBTAINING MOBILE NO AND/ OR E-MAIL IN ALL NRI ACCOUNTS
NBG/PBBU/NRI-GEN/6/2017 - 18 DATED 09/05/2017

REWARD & RECOGNITION SCHEME : PAYMENT OF HONORARIUM / INCENTIVES AND REIMBURSEMENT OF EXAMINATION AND RENEWAL FEES FOR CISA QUALIFICATION
CDO/STU-COURSES/4/2017 - 18 DATED 11/05/2017

FILLING UP OF MANDATORY FIELDS IN ACCOUNT OPE NING FORMS(AOF)
NBG/CS&OPS-CPCsROP/1/2 17 -18 DATED 12/05/2017

FROM SUBORDINATE TO CLERICAL CADRE ON OR AFTER 01.11.2012
CDO/P&HRD-IR/14/2017 - 18 DATED 12/05/2017

STANDARDIZATION OF THE SBI ENVELOPE FOR ALL OFFICES
M&C/M&C-SSTANDARDIZATION/1/2 17 -18 DATED 22/05/2017

STANDARDIZATION OF THE SBI LETTERHEAD FOR ALL OFFICES
M&C/M&C-STANDARDIZATION/2/2 17 -18 DATED 22/05/2017

STANDARDIZATION OF THE SBI VISITING CARD FOR ALL OFFICES
M&C/M&C-STANDARDIZATION/3/2 17 -18 DATED 22/5/2 17

PERSONAL BANKING ADVANCES LOAN AGAINST FINANCIAL SECURITIES WITHDRAWAL OF SCHEMES
NBG/PBU/PL-LOAN NSC/5/2 17 -18 DATED 22/5/2 17

SBI QUICK:MISSED CALL AND SMS BANKING CUSTOMER REGISTRATION CAMPAIGN:"DOUBLE QUICK"From 01.6.2 17 to 31.7.2 17
NBG/PBU/PREM-CAMPAIG/1/2 17 -18 DATED 23/5/2 17

MASTER CIRCULAR: RBI FACILITY FOR EXCHANGE OF NOTES AND COINS REITERATION OF INSTRUCTIONS
NBG/AGNYBKG-RBI-I/1/2017 - 18 DATED 25/05/2017

MERCHANT ACQUIRING BUSINESS (MAB) LAUNCH OF AADHAAR MERCHANT PAYMENT SYSTEM BHIM - AADHAAR- SBI
CS&NB/CS&NB-MAB/5/2017 - 18 DATED 25/05/2017

SBI SCHEME FOR PAYMENT OF EX-GRATIA LUMPSUM AMOUNT IN LIEU OF COMPASSIONATE APPOINTMENT MODIFICATION: REMOVAL OF PENURY NORMS
CDO/P&HRD-PM/16/2017 - 18 DATED 25/05/2017

FAMILY FLOATER GROUP MEDICLAIM POLICY FOR MEDICAL BENEFITS TO MEMBERS OF SBI-REMBS RENEWAL OF POLICY WITH EFFECT FROM 01.06.2017
CDO/P&HRD-PPFG/17/2017 - 18 DATED 30/05/2017

GOLD LOANS: AGRI GOLD LOAN AND PBBU GOLD LOAN MARKET VALUE AND ADVANCE VALUE OF GOLD EFFECTIVE FROM 01/06/2017
NBG/PBBU-PMD-GL/4/2017 - 18 DATED 31/05/2017

## నాట్యమయూరి - చి॥ మనోజ్ఞ



బుడి బుడి నడకలతో ఆడుకోవాల్సిన చిన్నారి నాట్యమయూరిలా నృత్యం చేస్తోంది. ముసి ముసి నవ్వులతో, ముద్దు ముద్దు మాటలతో తల్లిదండ్రులను మురిపించే చిన్నారి మనోజ్ఞ, కళామతల్లి మురిసిపోయేలా కూచిపూడి నృత్యప్రదర్శన భక్తి టివీలో అందరినీ మంత్రముగ్ధులను చేస్తూ జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సాధించింది. త్వరలో రష్యాలో జరిగే శాస్త్రీయ నృత్య పోటీలకు చి॥ మనోజ్ఞ ఎంపికైంది. నేషనల్ ఆర్టిస్టిక్ డాన్స్ అండ్ కల్చర్ ఛాంపియన్‌షిప్ పోటీల సబ్ జూనియర్ విభాగంలో $5^1/_2$ సంవత్సరాల ఆళ్ల మనోజ్ఞను బంగారు పతకం వరించింది. చి॥ మనోజ్ఞ హైదరాబాద్ నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతి చదువుతోంది. చి॥ మనోజ్ఞ మన యూనియన్ హైదరాబాద్ మాడ్యూల్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ ఎ. మల్లిఖార్జునరెడ్డి మరియు శ్రీమతి ఎ.సింధుల కుమార్తె. ఈ చిన్నారి మరెన్నో నృత్య ప్రదర్శనలివ్వాలని మంచి నాట్యకళాకారిణిగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.